క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సాయం



పెదపూడి(మొవ్వ): మండలంలోని పెదపూడి గ్రామానికి చెందిన మానేపల్లి చంద్రశేఖర్ ఆ నెల 17వ తేదీన మృతి చెందిన నేపథ్యంలో మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. పెదపూడి గ్రామ సర్పంచ్ తాతా రజిని చేతుల మీదగా మృతునికి భార్య నాగరత్నం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎడీవీఎల్ ప్రసాద్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ఆంనే యులు, వలంటీర్ తిరుమల పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



గుడివాడరూరల్: ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ పోటీలకు ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాల సాఫ్ట్‌బాల్ పురుషుల పోటీలు ఈనెల 20, 21 తేదీల్లో ఏజీఅండ్ ఎస్జీ సిద్ధార్థ కళాశాల (ఉయ్యూరు)లో నిర్వహించారని ఈ పోటీల్లో పాల్గొన్న తమ కళాశాల టీంలోని ఇద్దరు విద్యార్థులు జి.కోటేశ్వరరావు(బీఎస్సీ కెమిస్ట్రీ మొదటి సంవత్సరం), జి.భార్గవ్ (బీఎస్సీ) ప్రథమ సంవత్సరం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు కృష్ణా విశ్వ విద్యాలయ సాఫ్ట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్ఆర్కే ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

చిత్రలేఖనం పోటీలకు అనూహ్య స్పందన



మచిలీపట్నంటౌన్: స్థానిక పీఎం కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. పలు పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. 9వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ అందజేశారు. ఈ పోటీల్లో 1 నుంచి 5 స్థానాలను రాయేషా (కేంద్రీయ విద్యాలయం), జి.మౌనశ్రీ (కేంద్రీయ విద్యాలయం), స్వప్నశ్రీ (వేలేరు జేఎన్వీ), ఎస్.చరిత (కేంద్రీయ విద్యాలయం), ఎన్.లోహిత (పద్మావతి జూనియర్ కళాశాల) వరుసగా పొందారు.

లబ్ధిదారులకు నేరుగా ఫలాలు అందేలా పథకాలు



కోనేరుసెంటర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణల వలన ప్రజలకు నేరుగా ఫలాలు అందుతున్నాయని పలువురు వక్తలు అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం లోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంశంపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా దళారులు,మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతోందన్నారు. దీనివల్ల అవినీతిని అరికట్టడం జరుగుతోందన్నారు.వ్యవసాయరంగంలో తీసుకొచ్చిన మార్పులపై ఐఐఎం లక్నోకు చెందిన ఆచార్య సూర్యభూషణ్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం ద్వారా ఎక్కువ మంది ఉపాధి పొందడానికి ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని చెప్పారు. రైతు భరోసా లాంటి కార్యక్రమం ఇందుకు చక్కటి ఉదాహరణ అన్నారు. మహిళా సాధికారతపై వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ మహిళలు తమను తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించే విధానానికిస్వస్తి పలకాలనిసూచించారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు సుందర కృష్ణ, డాక్టర్ ఎన్.ఉష, సహాయ ఆచార్యులు డాక్టర్ రామశేఖర్ రెడ్డి, పలువురు సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలతో ప్రజలకు ఆరోగ్యం

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అన్నారు. మండలంలోని పాములలంకలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం (ఫేజ్ 2) మంగళవారం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలోని వైద్యబృందం 401 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. శిబిరాన్ని ఎంపీపీ రాజామణి, తహసీల్దార్ కుసుమకుమారి సందర్శించి పరిశీలించారు. వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శీలం రమేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

760 మంది రోగులకు పరీక్షలు

పమిడిముక్కల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ గురివిందపల్లి వంశీ ప్రారంభించారు. వైద్యులు సైరా కటూన్, రెహానా, ఎస్. తిలక్‌రావు, కే భూపాలాచారి రోగులకు పరీక్షలు జరిపారు. రక్త పరీక్షలు చేశారు. 760 మంది రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సుధాకర్ పర్యవేక్షించారు.

95 మందికి వైద్య పరీక్షలు

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ శిబిరం ద్వారా 95 మందికి వైద్య సేవలు అందుకున్నారు. మొవ్వ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.వేదరాజ్ కూచిపూడి, బార్లపూడి గ్రామాల నుంచి విచ్చేసిన రోగులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి.విజయ్ కుమార్, సీహెచ్‌వో కే దివ్య, కే కోమలి, ఆశా వర్కర్లు సహకరించారు.



గుమ్మళ్లపాడు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్సీ జయమంగళ

ప్రజారోగ్యం కోసమే ఆరోగ్య సురక్ష

మండవల్లి: మండలంలోని అయ్యవారిరుద్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం మంగళవారం జరిగింది. తహసీల్దార్ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం .అనీలా మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తే పీహెచ్‌సీలో సంప్రదించాలని సూచించారు. 423 మంది రోగులకు పరీక్షలు చేసి వారిలో నలుగురిని మెరుగైన చికిత్సకు వేరే ఆస్పత్రులకు తరలించినట్లు తెలిపారు. సర్పంచ్ బోనం శేషగిరిరావు, అప్పాపురం సర్పంచ్ బి.భోగేశ్వరరావు, ఈటీపీఆర్టీ ఎ.ఆనందబాబు, బి.గోకర్ణ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ బి.పద్దయ్య, వార్డు సభ్యుడు శ్రీను, ఎంపీటీసీ సీహెచ్ శ్రీకృష్ణ యాదవ్, వైస్ సర్పంచ్ నాగరాజు, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పి.శ్రీనివాస్, రవళి, కార్యదర్శి టి.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

450 మందికి వైద్య సేవలు

గుడివాడరూరల్: పేదవర్గాల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లాయపాలెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలను అందజేసి మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించి మందులు ఉచితంగా తీసుకొచ్చారన్నారు. కాగా ఈ శిబిరంలో 450 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గద్దే వెంకట రామాంజనేయులు (రాము), నేతల సుబ్బారావు, పాడిచేతి కృష్ణ, కుంభం నాగమణి, పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు రెహానా



మాట్లాడుతున్న సర్పంచ్ శేషగిరిరావు



శిబిరంలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం ఆకాంక్ష

కలిదిండి: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ అన్నారు. రెండో విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేశారు. శిబిరంలో 285 మందికి వైద్య సేవలు అందినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోకా సుజాత, తిరుమని నాగరాజు, బోమ్మిడి ధనరాజు, ఎ.దుర్గారావు, వైద్య సిబ్బంది ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎ.శ్రీనివాస్, పి.హేమంత్, ఎస్.విజయ్, ఎస్కే నసీరన్, సెక్రటరీ నాగబాబు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో నాణ్యమైన మందులు

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కైకలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అత్యంత నాణ్యమైన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2లో భాగంగా మంగళవారం గుమ్మళ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కొల్లేరు గ్రామాల్లోకి వచ్చి వైద్య సేవలు అందించడం ఇదే ప్రథమమన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కురెళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, గ్రామ సర్పంచ్ కొయ్య గంగయ్య, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీలు ఘంటసాల నాగమణి, మంగినేని రామకృష్ణ, శృంగవరప్పాడు, పెంచికలమర్రు సర్పంచ్‌లు ఘంటసాల భాగ్యలక్ష్మి జయమంగళ కాసులు, గ్రామ పెద్దలు జగన్నాథం, రామారావు, ఎంపీడీవో ఎన్ఎస్ ఉమామహేశ్వరరావు, వైద్యుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎ–3 పరీక్షలు ప్రారంభం



ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎ–3 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఒకటో తరగతి నుంచి పది వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం తెలుగు, మధ్యాహ్నం గణితం పరీక్షలు నిర్వహించారు. 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం తెలుగు, గణితం పరీక్షలు 9 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం తెలుగు, గణితం పరీక్షలు నిర్వహించారు. వడాలి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వి.ప్రభుదాస్ వడాలి జెడ్పీహైస్కూల్‌తో పాటు కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షలను పర్యవేక్షించారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పరీక్షలను పర్యవేక్షించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి



ముదినేపల్లి రూరల్: కేడీసీసీ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముదినేపల్లి బ్రాంచ్ మేనేజర్ కుమార్, సూపర్‌వైజర్ నాగభూషణం కోరారు. ముదినేపల్లిలో రుణాల రికవరీ, డిపాజిట్ల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి బ్యాంకు అందిస్తున్న పలు రకాల సేవలను వివరించారు. వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే కేడీసీసీ బ్యాంకు డిపాజిట్లపై అధిక శాతం వడ్డీ చెల్లించడంతో పాటు సీనియర్ సిటిజన్లకు 0.5 శాతం వడ్డీని అధికంగా ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ సకాలంలో చెల్లించాలన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు చిరు వ్యాపారాలకు కూడా రుణాలు ఇస్తున్నామన్నారు.

జాబితాలో ఓటు లేకపోతే నమోదు చేసుకోండి

పటమట(విజయవాడతూర్పు): ఓటర్ల తుది జాబితా విడుదలైన సందర్భంలో, తమ పేరు తుది జాబితాలో లేకపోతే వెంటనే తమ పేరును నమోదు చేసుకోవాలని సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో మంగళవారం నిర్వహించిన పొలిటికల్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుది జాబితా నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉందని, ఓటర్లు తమ ప్రాంతంలోని బీఎల్వోల ద్వారా కూడా అడిగి తెలుసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ ఓటర్ల పేరు తుది జాబితాలో లేనట్లయితే వెంటనే ఫామ్ 6 ను నింపి బీఎల్వోలకు సమర్పించాలన్నారు. సెంట్రల్‌లో మొత్తం 2,73,754 ఓట్లు ఉన్నాయని అందులో మహిళల ఓట్లు 1,40,656 కాగా మగవారి ఓట్లు 1,33,048 ఉండగా ఇతర ఓట్లు 50 ఉన్నారని తెలిపారు.

గత సమావేశంలో 1400 కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లకు ఉండే పోలింగ్ బూత్‌లో ఒక ఆక్సిలరీ బూతు ను ఏర్పాటు చేసేందుకు వసతులు ఉన్నాయో లేవో తెలుసుకోవాలని బీఎల్వోలకు చెప్పామన్నారు. వీటి ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయని నివేదిక ఇచ్చారు. మరో ఐదు పోలింగ్ కేంద్రాలు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలుగా అదే పోలింగ్ బూత్‌లో రాబోతున్నాయని తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు వై.సుందర్ పాల్ (వైఎస్సార్ సీపీ), వెంకట్ (బీజేపీ), ఎస్‌ఏ అన్సారి (కాంగ్రెస్), వీరభద్రరావు (సీపీఐ), యం వినోద్ కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ), చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, జెడ్‌సి–2 మల్యాద్రి, డెప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

పోలింగ్ కేంద్రాల్లో వసతుల తనిఖీ

తోట్లవల్లూరు: పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ ఎం.కుసుమకుమారి తెలియజేశారు. మండలంలోని బొడ్డపాడు, వల్లూరుపాలెం, చినపులిపాక, తోట్లవల్లూరు, పాములలంక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఆయా కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు అవసరమైన వసతులను కుసుమకుమారి పరిశీలించారు. అన్ని చోట్లా లైట్లు, ఫ్యాన్లు, ర్యాంపులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఉండేలా చూడాలని సూచించారు. ఎంఈఓ సురేష్, పీఆర్ ఏఈఈ రాఘవరావు, వీఆర్‌ఓలు నాగేశ్వరరావు, అసదుల్లా,పాల్గొన్నారు.



ప్రాకార మండపం పనుల పరిశీలన



కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ప్రాకార మండపం నిర్మాణ పనులు శివరాత్రికి ముందుగానే పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదేశించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యాన మంగళవారం ప్రాకార మండపం నిర్మాణ పనులను నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొరార సత్యవతి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పామురవికుమార్, మసీముక్కు వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నేటి యువతకు స్ఫూర్తి

గుడివాడరూరల్: భవిష్యత్ తరాలకు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గొప్పతనాన్ని తెలిసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక కాకర్లవీధిలోని ఆయన విగ్రహానికి వాకర్స్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చంద్రబోస్ సొంత ఆర్మీని స్థాపించి బ్రిటీష్‌వాళ్లతో పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు మెరుగుమాల శివరామకృష్ణ, డిప్యూటీ గవర్నర్ ఆర్జా ప్రసాద్, పి.సత్యనారాయణ, కార్యదర్శి కోన రామారావు, కోశాధికారి కొమరవోలు రామకృష్ణ, సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, వంగపండు బ్రహ్మాజీ, రంగారావు పాల్గొన్నారు. కాకర్లవీధిలో ఉన్న సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా సామాజిక వేత్త మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత శ్రమించాలని ఆర్‌కే ఆకాంక్షించారు.



సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్టేడియం వాకర్స్‌క్లబ్ సభ్యులు

నేటి నుంచి ‘ఆడుదాం ఆంధ్రా’

ముదినేపల్లి రూరల్: నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల షెడ్యూల్‌ను ఎంపీడీవో పి.మల్లీశ్వరి మంగళవారం ప్రకటించారు. మండల స్థాయిలో క్రికెట్ వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీల్లో పలు జట్లు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యాయన్నారు. వీరికి నియోజకవర్గ స్థాయిలో ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో వాలీబాల్ పోటీలకు ఎంపికైన గురజ పురుషుల జట్టు, కోడూరు మహిళల జట్టుకు ఈనెల 24, 25వ తేదీల్లో కైకలూరు గవర్నమెంటు డిగ్రీ కాలేజీలో పోటీలు నిర్వహిస్తారన్నారు. క్రికెట్ పోటీలకు ఎంపికైన గురజ పురుషుల జట్టు సింగరాయపాలెం మహిళల జట్టుకు 24, 25వ తేదీలలో కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీలు జరుగుతాయన్నారు. ఖోఖో పోటీలకు సంబంధించి బొమ్మినంపాడు పురుషుల జట్టు ఇదే గ్రామానికి చెందిన మహిళల జట్టుకు 27న కైకలూరు మండలం ఆరుతెగలపాడు జెడ్పీ హైస్కూల్లో పోటీలు జరుగుతాయి. కబడ్డీ పోటీల్లో చిగురుకోట పురుషుల జట్టు, పెదగొన్నూరు, గురజ మహిళల జట్లకు 29న ఆరుతెగలపాడు జెడ్పీ హైస్కూల్లో బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించి పెయ్యేరు పురుషుల జట్టు, పెదగొన్నూరు మహిళల జట్టుకు 29న ఆరుతెగులపాడు జెడ్పీ హైస్కూల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు.

నైపుణ్యాలను వెలికితీస్తున్న ‘ఆడుదాం ఆంధ్రా’



మొవ్వ: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంత యువతలోని నైపుణ్యాన్ని బయటకు తీయటానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడా కారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. బాలుర విభాగం క్రికెట్ పోటీలో పెదపూడి జట్టు, ఖోఖో అయ్యంకి, కబడ్డీ కోసూరు, బ్యాడ్మింటన్ కూచిపూడి, వాలీబాల్ పెదముత్తేవి సచివాలయాల క్రీడాకారులు గెలిపొందారు. బాలికల విభాగంలో వాలీబాల్ పెదముత్తేవి, కబడ్డీ మొవ్వ–2, బ్యాడ్మింటన్ అయ్యంకి సచివాలయ క్రీడాకారులు గెలుచుకున్నారు. వీరు త్వరలో జరగబోయే పామర్రు నియోజకవర్గ పోటీలో ఉత్తమ ప్రతిభ చూపి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, వైఎస్సార్ సీపీ నాయకులు కొండేటి చందు, పాఠశాల హెచ్ఎం ఎస్.సాంబశివరావు, పీడీలు ఏ రామారావు, కే వెంకటేశ్వరరావు, బి.నాగశివ, సచివాలయ సిబ్బంది ఏ మహేష్, ఎం.నవీన్, ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

గుడివాడరూరల్: సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం అభినందనీయమని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బండారు శ్యాంకుమార్ పేర్కొన్నారు. పట్టణ గాయత్రి విశ్వకర్మ మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్యాం ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించి విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ పట్టణాధ్యక్షుడువసుధ బసవేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్లుగా మహిళా సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ అభినందించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు భవిరి శంకర్‌నాథ్, జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, బీసీ సంఘ నాయకుడు, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మల్లంపల్లి వెంకట్రావ్, సంఘ అధ్యక్షురాలు చింతలూరి ఉమాదేవి పాల్గొనగా వైద్యులు వంశీకృష్ణ, అన్నే రామకృష్ణ, ఫ్రాన్సిస్ కోటయ్య, అనుదీప్ వైద్య సేవలు అందించారు.



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు